# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 289 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, గురువారం.06.02.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ప్రయాగ్ రాజ్ లో ప్రధాని నరేంద్ర మోడీ, పుణ్య స్నానం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 05

ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభ మేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయా గ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతో పాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారం భమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరా త్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉ త్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

## దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్లో మంత్రి సీతక్క నేతృత్వంలో ఎస్ టి ఎమ్మెల్యేల సమావేశం





హైద్రాబాద్.నివాస్.న్యూస్.ఫిబ్రవరి5

హాజరైన విప్ రామచంద్రనాయక్, ఎమ్మెల్యేలు మురళి నాయక్, రామ్ దాస్ నాయక్, వెడమ బుజ్జి.జాలే ఆదినారాయణ, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులుగిరిజన, ఆదివాసీల సంక్షేమం పై సమీక్ష మంత్రి సీతక్క గిరిజన సంక్షేమాన్ని బలోపేతం చేసేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశాము గిరిజన సంక్షేమం మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది గత పది సంవత్సరాల్లో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమంపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది గత ప్రభుత్వం పోడు సమస్యలను పట్టించుకోలేదు, ఐటీడీఏ లను బలహీన పరిచింది ఇందిరా జలప్రభ వంటి పథకాలకు నీళ్లు కేటాయిం చకుండా నిర్వీర్యం చేసింది గిరిజన ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సీఎం సానుకూలంగా స్పందించారు ఎస్ టి ఎమ్మెల్యేల సమావేశంలో చర్చించిన అంశాలను సీఎంకు నివేదిస్తాం రేపు ముఖ్యమంత్రి తో ఎస్టి ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా సమావేశం అవుతాం సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవల కోసం రూ. 2 కోట్లు కేటాయిస్తున్నాం ప్రతి గిరిజన పాఠశాలలో, తండాల్లో సేవాలాల్ జయంతి ఉత్సవలను ఫిబ్రవరి 15 న ఘనంగా నిర్వహించుకుందాం

## ఈసారి ఆప్ ఆధిపత్యానికి బిజెపి గండి?



న్యూఢిల్లీ హైదర్ బాద్ ఫిబ్రవరి 5

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరు గెలవబోతున్నారనే అంశంపై ఎగ్జిట్ పోల్ అంచనాలు వెలువడ్డాయి. 70 సీట్లున్న ఢిల్లీ అసెంబ్లీలో అత్యధిక సీట్లు గెలువబో తున్న పార్టీ, ఇతర పార్టీలకు ఎన్ని సీట్లు వస్తాయనే దానిపై ఎగ్జిట్ పోల్ తన అంచనాలను ప్రకటించింది. ఇందులో ఈసారి కేంద్రంలో బీజేపీ ఢిల్లీలో ఆప్ ఆధిప త్యానికి గండి కొట్టబోతున్న ట్లు తెలిపింది.ఎగ్జిట్ పోల్ ప్రకారం 70 సీట్ల ఢిల్లీ అసెంబ్లీలో బీజేపీ ఈసారి ఏకంగా 35 నుంచి 40 సీట్లు దక్కించు కోబోతున్నట్లు తెలిపింది. అలాగే అధికార ఆప్ కు 32 నుంచి 37 సీట్లు లభించబో తున్నట్లు వెల్లడించింది. కాంగ్రెస్ పార్టీకి 0 నుంచి 1 సీటు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిపింది. దీంతో గత మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ఊపుమీ దున్న ఆప్ ఆధిపత్యానికి గండిపడటం ఖాయమని ఎగ్జిట్ పోల్ తేల్చేసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి ఆప్, బీజేపీ మధ్య గట్టి పోరు సాగింది. ఇరు పార్టీలు విజయం కోసం తీవ్రంగా ప్రయత్నించారు. కేజ్రివాల్ నేతృత్వంలోని ఆప్ వరుసగా నాలుగోసారి ఢిల్లీలో అధికారం దక్కించు కునేందుకు శ్రమించారు. ఆ అయితే కేంద్రంలో మూడో సారి గెలిచినా ఢిల్లీని గెలవలేకపోతు న్నారన్న అపప్రదను పోగొట్టుకునేం దుకు బీజేపీ నేతలు పక్కా వ్యూహాలు రచించారు. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్ అంచనాలు కాషాయ దళంలో ఊపుతెచ్చాయి.

## వైరల్ జ్వరంతో ఇబ్బందిపడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్




ఆంధ్ర ప్రదేశ్.నివాస్.న్యూస్.ఫిబ్రవరి5

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వైరల్ జ్వరంతో ఇబ్బందిపడుతున్నారు. జ్వరంతోపాటు స్పాండిలైటిస్ బాధపెడుతోంది. వైద్యుల సూచన మేరకు ప్రస్తుతం విశ్రాంతి తీసుకొంటున్నారు. వీటి మూలంగా గురువారం నాటి రాష్ట్ర క్యాబినెట్ సమావేశానికి పవన్ కల్యాణ్ హాజరు కాలేకపోవచ్చు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కార్యాలయం


## ఢిల్లీలో లోకేష్‌తో ప్రశాంత్ కిషోర్ భేటీ




ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5

కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ తో భేటీ అయ్యేందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఢిల్లీ వెళ్లారు. లోకేష్ కేంద్ర మంత్రిని కలవడానికి ముందుగానే లోకేష్ ను కలిసేందుకు ప్రశాంత్ కిషోర్ వచ్చారు. ప్రశాంత్ కిషోర్ ప్రస్తుతం సొంతరాజకీయాలు చేసుకుంటున్నారు. జనసురాజ్ పేరుతో బీహార్ లో పార్టీ పెట్టుకుని అగ్రెసివ్ గా పోరాటం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆయన నారా లోకేష్ ను కలిసేందుకు ఢిల్లీ వచ్చారు. ఏ అంశంపై చర్చిస్తారన్నదానిపై స్పష్టత లేదు. ప్రస్తుతం ప్రశాంత్ కిషోర్ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ పన్నులు చేయడంలేదు. ఐ ప్యాక్ నుంచి కూడా పూర్తిగా బయటకు వచ్చారు. అయితే లోకేష్, చంద్రబాబుతో మాత్రం సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. గత ఎన్నికల్లో టీడీపీకి పని చేసిన రాబిన్ శర్మ ఇప్పటికీ టీడీపీకి పని చేస్తున్నారు. తెలంగాణలో టీడీపీని రివైవ్ చేసేందుకు ఆయన ప్రణాళికలు రెడీ చేస్తున్నారన్న ప్రచారం జరిగింది. కానీ ఈ విషయంలో ఎలాంటి ముందడుగు పడటం లేదు. బీహార్ ఎన్నికల విషయంలో ప్రశాంత్ కిషోర్ ప్రస్తుతం ఒంటరిగా పోటీ పడుతున్నారు. ఉపఎన్నికల్లో ఆయన పార్టీ తరపున పోటీ చేసిన స్థానాల్లో అభ్యర్థులు మూడో స్థానంలో నిలిచారు. ఇటీవల ఉద్యోగ నియామకాల విషయంలో జరిగిన అవకతవకల విషయంలో ఆమరణదీక్షచేసి ప్రజల్లో పేరు తెచ్చుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆయన గేమ్ ఛేంజర్ అవుతారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే బీహార్ ఎన్నికల విషయంలో నారా లోకేష్ చేసేదేమీ ఉండదు. ఏ అంశంపై లోకేష్ తో భేటీ అయ్యారన్నది క్లారిటీ రావాల్సి ఉంది.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభం




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5

సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనున్న పోలింగ్ ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ ఎన్నికల బరిలో 699 మంది అభ్యర్థులు ఢిల్లీలో మొత్తం 13,766 పోలింగ్ కేంద్రాలు ఓటు హక్కు వినియోగించుకోనున్న 1.56 కోట్ల మంది 3 వేల సమస్యాత్మక పోలింగ్ బూత్‌లు గుర్తింపు ఎన్నికల విధుల్లో 35 వేల మంది పోలీసులు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో డ్రోన్లతో పర్యవేక్షణ ఈ నెల 8న ఓట్ల లెక్కింపు, ఫలితాలు బీజేపీ, ఆప్, కాంగ్రెస్ నేతల మధ్య పోటాపోటీ అవాంఛనీయ ఘటనలు జరగకుండా.. ఢిల్లీ పోలీసు యంత్రాంగం పటిష్ఠమైన చర్యలు సాయంత్రం 6:30 గంటల తర్వాత ఎగ్జిట్ పోల్స్

## ఢిల్లీలో భారీగా విదేశీ గంజాయి సీజ్




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5

ఢిల్లీ ఎయిర్ పోర్టులో భారీగా విదేశీ గంజాయి పట్టుబడింది. రూ.47 కోట్ల విలువైన గంజాయిని తరలిస్తున్న ఐదుగురుని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. వారి నుంచి గంజాయిని సీజ్ చేశారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ఐదుగురు స్మగ్లర్లు గంజాయిని 94 ప్యాకెట్లలో ప్యాక్ చేసి 5 ట్రాలీ బ్యాగుల్లో నింపి తరలించారు. నిందితులను అదుపులోకి తీసుకున్న కస్టమ్స్ అధికారులు వారిపై ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.




# నిరుపేద కుటుంబానికి అర క్వింటా బియ్యం మరియు ఆర్థిక సహాయం చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ది:–5/2/2025 బుధవారం, ఎదులాపురం మున్సిపాలిటీ,జలగం నగర్ కు చెందిన ఘంటేల.ప్రేమ్ చంద్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.వారి కుటుంబ పరిస్థితులు బాగా లేకపోవడం తో వారి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా అర క్వింట బియ్యం మరియు ఆర్థిక సహాయం చేసిన సురేష్ నాయక్.వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి,ఎల్ల వేళలా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉ ఒటుందని భరోసా ఇచ్చారు.వారితో పాటు కాంగ్రెస్ నాయకులు సంగయ్య,నరేందర్, కొక్కు.రాజు,ఖాజా మియ,వినయ్,సత్తార్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ హాస్పిటల్స్ సిబ్బందికి నాలుగు నెలలు పెండింగ్ వేతనాలు చెల్లించాలి ఏఐటిసి ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రమేష్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఏఐటీయూసీ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రాజ్యం






**నివాస్ న్యూస్ నారాయణఖేడ్**

రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ హౌస్ కీపింగ్ పేషెంట్ కేర్ సిబ్బందికి నాలుగు నెలల వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బంది ఎదురుకుంటున్నారు వీరందరికీ వెంటనే వేతనాలు ఇవ్వాలని కోరడం జరిగింది . ఈరోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రభుత్వ దవాఖాన సూపర్డెంట్ కివినతి పత్రంఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని లేనియెడల రేపటినుండి నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి ఆనంద్ భాగయ్య అశోక్ కార్మికులు భారతి ఎలీషా సుజాత లక్ష్మి యశోద కవిత ప్రారమ్మ రాములు బాలమ్మ విట్టల్ తదితరులు పాలుగోన్నారు

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ కేటాయింపులు పైన నిరసన

**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో యువతను నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మల్కాపురం పాత హెచ్.పి పెట్రోల్ బంక్ వద్ద బుధవారం యువత ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ యువత మరియు ఉపాధి సంక్షోభాన్ని విస్మరించే బడ్జెట్ అని అన్నారు. ఈ బడ్జెట్‌లో అత్యంత స్పష్టమైన లోపం నిరుద్యోగంపై పూర్తి నిశ్శబ్దం. నిరుద్యోగం మరియు నిరుద్యోగిత సంక్షోభం ఉన్నప్పటికీ, ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో "నిరుద్యోగం" అనే పదాన్ని ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. దేశంలో ఉద్యోగ సృష్టి క్రమబద్ధంగా పతనమైందని అంగీకరించడానికి ప్రభుత్వం నిరాకరించడానికి ఇది భయంకరమైన సూచన అని అభిప్రాయపడ్డారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన 2025 కేంద్ర బడ్జెట్ దేశంలోని పెరుగుతున్న నిరుద్యోగం, యువతకు అధికారిక ఉపాధి తగ్గడం మరియు పెరుగుతున్న ఆర్థిక అసమానతలను – పరిష్కరించడంలో విఫలమైందన్నారు. అధికారిక ఉపాధిలో 25 ఏళ్లలోపు వ్యక్తుల నిష్పత్తి 2018–19లో 68.9% నుండి 2023–24లో 50.2%కి పడిపోయింది. ఈ ప్రమాదకరమైన ధోరణిని తిప్పికొట్టే బదులు, ప్రభుత్వం దానిని విస్మరించాలని ఎంచుకుంది. భారతదేశ శ్రామిక శక్తిలో గణనీయమైన వాటా అనధికారిక, తక్కువ జీతం మరియు అసురక్షిత ఉద్యోగాలలో చిక్కుకుంది, సామాజిక భద్రత, కనీస వేతనాలు లేదా గౌరవప్రదమైన పని పరిస్థితులు అందుబాటులో లేవు. అయినప్పటికీ, ఉపాధిని అధికారికం చేయడానికి లేదా కార్మిక రక్షణలను మెరుగుపరచడానికి బడ్జెట్ ఎటువంటి ఖచ్చితమైన ప్రణాళికను అందించలేదు. ఉపాధి కల్పన పట్ల ఈ స్పష్టమైన నిర్లక్ష్యం బడ్జెట్ యొక్క యువత మరియు కార్మిక వ్యతిరేక స్వభావాన్ని బహిర్గతం చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్ 2025 ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల,




ప్రజా వ్యతిరేక విధానాలకు మరో ఉదాహరణ. నిరుద్యోగ సంక్షోభాన్ని అంగీకరించడానికి నిరాకరించడం, ఆదాయ అసమానతను పరిష్కరించడంలో విఫలమవడం మరియు కార్మికులు, రైతులు మరియు మహిళల అవసరాలను విస్మరించడం ద్వారా, ప్రభుత్వం మరోసారి ప్రజల సంక్షేమం కంటే కార్పొరేట్ లాభాలకు ప్రాధాన్యత ఇచ్చిందని వాపోయారు. %ణ్ఖీ×% ఈ కార్మిక వ్యతిరేక, యువత వ్యతిరేక బడ్జెట్‌ను తీవ్రంగా ఖండిస్తుంది. తక్షణ దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతుంది. భారతదేశ శ్రామిక ప్రజలకు న్యాయమైన మరియు సమానమైన భవిష్యత్తును నిర్ధారించడానికి మేము నిర్దిష్ట ఉద్యోగ సృష్టి కార్యక్రమాలు, బలమైన కార్మిక రక్షణలు మరియు ప్రజా సేవలలో తక్షణ పెట్టుబడులను ప్రోత్సహించాలని తమ డిమాండ్లను తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రావణ్, సహాయ కార్యదర్శి,ఎస్. వాసు, మల్కాపురం జోన్ అధ్యక్షుడు బి. శ్రీను, నాయకులు,జి. రామకృష్ణ, జి.గణేష్, జి శంకర్, జి నరేష్, ఎస్.రాజు, బి.ప్రసాద్, ఎం.కిరణ్, జి.దాసు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ అనుమతులు ఇక సులభం మార్గదర్శకాలు విడుదల

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్ర వరి5**

సెల్ఫ్ సర్టిఫికేషన్ స్కీమ్ కింద ఆంధ్రప్రదేశ్లో భవన నిర్మాణ అనుమతులపై రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాంత స్థానిక సంస్థలే ఇక నుంచి అనుమతులు ఇచ్చేలా మార్గదర్శకాలు జారీ చేసింది. సీఆర్డీఏ మినహా అన్ని చోట్లా అనుమతులు జారీ చేసే అధికారాన్ని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల పరిధి నుంచి పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకు బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. 300 చదరపు మీటర్లు మించని నిర్మాణాలకు స్వయంగా యజమానులే ప్లాన్ ధ్రువీకరించి దరఖాస్తు చేసేలా చట్టంలో మార్పులు చేశారు. ఆర్కిటెక్టులు, ఇంజినీర్లు, టౌన్ ప్లానర్లు కూడా దరఖాస్తు చేసేలా అవకాశం కల్పిస్తూ మార్గదర్శకాలు విడుదల చేసింది. లైసెన్స్ టెక్నికల్ పర్సన్లు కూడా ఇంటి ప్లాన్ను ధ్రువీకరించి అప్లోడ్ చేసే అవకాశం కల్పించింది. కేవలం నివాస భవనాలకు మాత్రమే ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు పోర్టల్లో ప్లాన్ అప్లోడ్ చేసేందుకు నిబంధనలను సరళతరం చేసింది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని మరింతగా ప్రోత్సహించేందుకే భవన నిర్మాణ అనుమతులను సరళతరం చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా భవన నిర్మాణ అనుమతుల కోసం సెల్ఫ్ సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రవేశపెట్టారు. ఆన్




లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టంలో ఎలాంటి ఉల్లంఘనలు చోటు చేసుకున్నా సంబంధిత భవనాల యజమానులపై కఠిన చర్యలు ఉంటాయని మార్గదర్శకాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ మార్గదర్శకాలు జారీ చేశారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తొగుట:టెక్నాలజీ బాగా పెరిగింది,టెక్నాలజీ మంచి గురిం చి అందిపుచ్చు కోవాలని, మనిషి మనుగడా టెక్నా లజీతో ముడిపడి ఉందని తొగుట ఎస్ఐ రవి కాంత్ రావు సూచించారు. బుధవారం సైబర్ జాగ్రూక్త దివాస్ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం "కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ పాఠశాల తొగుట' విద్యార్థినులకు ప్రస్తుతం జరుగు తున్న సైబర్ నేరాల గురించి, సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ టెక్నాలజీ మంచి గురించి అంది పుచ్చుకోవాలని, మనిషి మనుగడా టెక్నాలజీతో ముడిపడి ఉందని,అదే సమయంలో సైబర్ నేరా లపై అప్రమత్తంగాఉండాలని సూచంచారు.గుర్తు తెలియని వ్యక్తులు పంపించే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని అన్నారు.సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బులు పోగొట్టుకుం టున్నారని తెలిపారు. జాబ్స్ ఉన్నాయి, ఆఫర్లు ఉన్నాయి, గిఫ్ట్ లు వస్తాయని, ఎన్నో రకాలుగా మోసం చేస్తున్నారని వాటిని అన్ని టినీ దృష్టిలో పెట్టుకోవాలని పేర్కొన్నారు.



# కులగనన నివేదికతో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం





**నివాస న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో కుల గణన రిజర్వేషన్ల అంశంపై చర్చ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి బీసీ కులగననకు బలపరిచిన సందర్భంగా మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కు హర్షం వ్యక్తపరచడం జరిగింది మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వము తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తపరుస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ప్రజా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున జేజేలు పలుకుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి కి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలపడం జరిగింది,మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో బాణాల సంచా కాల్చి / మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత ప్రాధాన్యం ఉన్న కులగనన సర్వేను మరింత పకడ్బందీగా నిర్వహించడమే కాకుండా అసెంబ్లీలో ప్రవేశపెట్టి దానికి అధికారికముద్ర కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో కుల గణన ఎస్సీ వర్గీకరణ నివేదికను ప్రవేశపెట్టడంతో పాటు శాసనసభ శాసనమండలి సభలో ఆమోద ముద్ర వేయడంతో మక్తల్ నియోజవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుతూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ.. కుల గణన ఎస్సీ వర్గీకరణ సర్వే తో రాష్ట్రంలోని అన్ని కులాలకు ఎంత మేరకు ప్రాధాన్యం ఉందో అందరికీ తెలియజేశారని.. ఈ సందర్భంగా అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఈ నివేదిక దోహద పడుతుందని అన్నారు. 2011 జనాభా లెక్కలు తప్ప మిగతా ఇలాంటి సర్వేకు అధికారికముద్రలేదని.. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కులగన సర్వేకు మాత్రమే అధికారికమైనదని దీనికి ప్రజా ప్రభుత్వ ఆమోదముద్ర ఉందని అన్నారు. దేశంలోనే కుల గణన సర్వే ను చేపట్టి.. దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించిన తొలి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని.. తొలి సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. భవిష్యత్తులో కులగనన సర్వే విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక బెంచ్ మార్కుగా మిగతా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# "గ్రామ దేవతలను మనం నిష్కల్మషమైన మనస్సుతో పూజిస్తే..అనునిత్యం మనల్ని కంటికి రెప్పలా కాపాడుతారు : హైకోర్టు సీనియర్ న్యాయవాది అండిబోయిన లక్ష్మీ

## ఘనంగా శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5**

మన గ్రామంలో కొలువైవున్న దేవతలను మనం నిష్కల్మషమైన మనస్సుతో నిస్వార్థంగా సహృదయంతో చేసిన పూజలు వలన, మనల్ని మన కుటుంబ సభ్యులనే కాకుండా గ్రామంలో నివసిస్తున్న ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుతారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది,రాష్ట్ర యాత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అండిబోయిన లక్ష్మీ అన్నారు,గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)78వ వార్డు పరిధిలో ఉన్న అగనంపూడి గ్రామంలో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది,ఈ మహత్తరమైన దైవ వేడుకకు ముఖ్య అతిథులుగా హైకోర్టు సీనియర్ న్యాయవాది అండిబోయిన లక్ష్మీ,అంతర్జాతీయ వెయిట్ లిఫ్టింగ్ బంగారు పతకం గ్రహీత,ఉక్కు కార్మిక నేత,అండిబోయిన అప్పారావు దంపతులు హాజరై కోలాటాలు,తప్పెటగుళ్ళు,మంగళ వాయిద్యాలు,వేద పండితులు మంత్రోచ్చారణలు మద్య శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారికి పసుపు కుంకుమ పూలు గాజులు పండ్లు చీరలతో కూడిన ప్రత్యేక సారేను సమర్పించి శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం జరిగిన సమావేశంలో ముత్తైదువులు మహిళలు గృహిణులు భక్తులను ఉద్దేశించి హైకోర్టు న్యాయవాది అండిబోయిన లక్ష్మీ మాట్లాడుతూ అగనంపూడి గ్రామంలో కొలువైవున్న శ్రీ పైడితల్లి అమ్మవారి మంగళకరమైన దివ్యాశీస్సులు కరుణాకటాక్షాలు సర్వావస్థల్లోను గ్రామంలో నివసిస్తున్న ప్రజలందరిపై ఉంటూ..ఊరు వారందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని,అంతేకాకుండా ప్రతీ సంవత్సరం అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని ఊరు ప్రజలందరూ కలిసి పండుగలా



ఘనంగా నిర్వహించుకోవాలని భక్తి పూర్వకంగా పిలుపునిచ్చారు,మహత్తరమైన ఈ వార్షికోత్సవ వేడుకలో వినాయక నగర్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి చుక్క ఈశ్వరరావు,గెద్దాడ పెద్ద అప్పలకొండ,గెద్దాడ చిన్నారావు,పోలవరపు నర్సింగరావు,నెల్లి శ్రీనివాస రావు,గెద్దాడ సత్యవతి,గెద్దాడ రమేష్,సూర్యనారాయణ ,ఏవీ రమణ,బొంతు కనకరాజు,బత్తిన రాము,కడవల నాయుడు, జయ,ఉమా,దేవి,ముత్తైదువులు,మహిళలు,గృహిణులు,యువతీ యువకులు,భక్తులు,కమిటీ ప్రతినిధులు సభ్యులు, వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,స్థానికప్రజలు పాల్గొని అమ్మవారు కృపకు పాత్రులు అయ్యారు.



ఏలూరు జిల్లా. ఏలూరు ఏలూరు నగరంలో ఏసీబీ అధికారుల దాడి. ఏలూరు ఫుడ్ సేఫ్టీ అధికారినీ కావ్య రెడ్డి ని వలపన్ని పట్టుకున్న ఏసీబీ అధికారులు. 15వేలు నగదు స్వాధీనం.. అధికారితో పాటు ఆఫీస్ సభర్డినేట్ పుల్లారావు అరెస్ట్. దాడిలో పాల్గొన్న ఏసీబీ డీఎస్పీ.

# ప్రభుత్వం.9 నెలలుగా జీతాలు ఇవ్వలేదు



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆత్మకూర్ ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న 14 మంది కాంట్రాక్టు వర్కర్స్ కు 9 నెలలు జీతాలు ఇవ్వాలని అలాగే పిఎఫ్ ఈఎస్ఐ డబ్బుల డబ్బుల జమను ఈఎస్ఐ హెల్త్ కార్డును వారి కుటుంబ వివరాలను సేకరించి కార్డ్స్ ఇవ్వాలని అలాగే ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆత్మకూరు హాస్పిటల్ లో పనిచేస్తున్న వర్కర్స్ అందరూ జీతాలు ఇచ్చేదాకా ధర్నాను కొనసాగిస్తామని ఏఐటియుసి వనపర్తి జిల్లా అధ్యక్షులు టి శ్రీహరి డిఎంహెచ్ ఓ అలాగే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని అధికారులు వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సంఘం నాయకురాలు బాలరాజుపార్వతమ్మ నాగమ్మ శైలజ టీ బాలకిష్టమ్మ ఏ బాలకృష్ణమ్మ మణెమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఢిల్లీలో ప్రశాంతంగా కొనసాగుతున్న పోలింగ్!



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 05

దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ సాగనుంది, ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గా ల్లో పోలింగ్ మొదలైంది , ప్రధానంగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. ఎన్నికలకు పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది. ఎన్నికల ఫలితాలను ఫిబ్రవరి 8న ప్రకటించను న్నారు. ఈసారి ఢిల్లీ ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా రు. అదే సమయంలో, ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో పోలింగ్ జరుగుతుంది. ఇందుకు గానూ 13 వేల 766 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 1.56 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకోనున్నారు. వాటిలో3 వేలకు పోలింగ్ సెంటర్లను సమస్యాత్మకమైవనిగా గుర్తించి అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు.

డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిఘాను పెంచారు.

ఒకవైపు ఢిల్లీలో ఎన్నికల కోలాహలం కనిపిస్తుంటే, పొద్దున్నే పూజల సందడి కనిపిస్తోంది. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ యమునా ఘాట్ దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు మాజీ మంత్రి మనీష్ సిసోడియా కూడా పూజలు చేశారు. కల్కాజీలోని ఒక ఆలయంలో సిసోడియా పూజలు నిర్వహించారు. ఇక, ఎన్నికల నేపథ్యంలో అయా పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ నిర్వహిం చారు అధికారులు.

# ఈ మధ్య వయస్సు తో సంబంధం లేకుండా గుండె పోటు వస్తున్నాయి....

## కల్తీ ఆహార లోపమా లేక ఆరోగ్యం పట్ల అవగాహన లేకపోవడమా...తెలియడం లేదు....

## డాన్స్ చేస్తూ కుప్పకూలిన ఇంటర్ విద్యార్థిని



మహబూబాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5

సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలలో షాకింగ్ ఘటన జరిగింది. మంగళవారం రాత్రి పదో తరగతి విద్యార్థులకు ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. ఈ క్రమంలో మరిపెడ మండలం తానం చర్ల శివారు సపావట్ తండాకు చెందిన సపావట్ రోజా (16)ఇంటర్ .. వేదికపై డ్యాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. వెంటనే తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు రోజాను ఆసుపత్రికి తరలించగా. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. వార్త తెలిసిన తల్లిదండ్రులు ఒక్క సరిగా శోక సంద్రం లో మునిగిపోయారు

# రైతు ఖాతాలో రైతు భరోసా నిధులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 05

తెలంగాణ ప్రభుత్వం బుధవారము రైతు భరోసా నిధులను విడుదల చేసింది, మండలాల్లో గ్రామాల వారీగా నగదు జమ జరుగుతున్న సంగతి తెలిసిందే, ఈరోజు ఉదయం ఒక ఎకరం వరకు సాగులో ఉన్న భూములకు లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేసింది, రేవంత్ సర్కార్ జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నాలుగు కొత్త పథకాలను ప్రారంభిం చిన విషయం తెలిసిందే. అందులో రైతు భరోసా పథకం ఒకటి. గణతంత్ర దినోత్సవం నాడు రైతు భరోసా నిధులను ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతుల ఖాతాల్లోకి రేవంత్ రెడ్డి జమ చేశారు. అయితే, ఆరోజు సెలవు రోజు కావడంతో మరుసటి రోజు రాష్ట్ర ప్రభుత్వం 32 జిల్లాల్లోని 563 గ్రామాల్లో 4,41,911 మంది రైతులకు ఒక్కో ఎకరానికి తొలి విడతగా రూ.6వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. అయితే, మిగిలిన రైతులకు రైతు భరోసా నిధులు జమ కాకపోవటంతో వారు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో ఎకరం భూమి కలిగిన రైతులకు ఇవాళ రైతు భరోసా నిధులను విడుదల చేస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. ఒక ఎకరం వరకు సాగులో ఉన్న భూములకు సంబం ధించి మొత్తం 17.03 లక్షల రైతుల అకౌంట్లకు రైతు భరోసా నిధులు ఇవాళ జమ అవుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో వీటిని పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అయితే, ఎకరంకు పైబడి పొలం కలిగిన రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు ఎప్పుడు వస్తా యనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. దశల వారిగా ఎకరం, రెండెకరాలు.. ఐదెకరాలు కలిగిన రైతుల ఖాతాల్లో 'రైతు భరోసా' నిధులను ప్రభుత్వం జమ చేయనున్నట్లు తెలుస్తుంది.

# టెట్ అర్హతతో రైల్వేలో టీచర్ ఉద్యోగాలు!




హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5

రైల్వే శాఖలోని ఆర్ఆర్‌బీ మినిస్టీరియల్, ఐసోలేటెడ్ కేటగిరీ పోస్టులకు దరఖాస్తు గడువు రేపటితో ముగు స్తుండటంతో తాజాగా కీలక ప్రకటన జారీ చేసింది. ఈ క్రమంలో రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు (ఆర్ ఆర్ బి) దరఖా స్తు గడువు పెంపొందిస్తూ తాజా ప్రకటన జారీ చేసింది మేరకు దరఖాస్తు గడువు ఫిబ్రవరి 16, 2025వ తేదీ వరకు పొడిగించింది. దీంతో ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులకు మరో అవకాశం కల్పించింది. చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆర్ఆర్‌బీ అభ్యర్థులకు సూచించింది. ఈ నోటిఫికే షన్ ద్వారా పోస్ట్ గ్రాడ్యు యేట్ టీచర్లు, సైంటిఫిక్ సూపర్‌వైజర్, ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు, చీఫ్ లా అసిస్టెంట్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్, జూనియర్ ట్రాన్స్‌లేటర్, లైబ్రేరియన్, ప్రైమరీ రైల్వే టీచర్, అసిస్టెంట్ టీచర్ తదితర పోస్టులు మొత్తం 1036 వరకు భర్తీ చేయనున్నారు. అర్హత గల అభ్యర్థులు ఫిబ్రవరి 16, 2025వ తేదీ రాత్రి 11.59 గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలి.

పోస్టుల వివరాలు

పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టుల సంఖ్య : 187
సైంటిఫిక్ సూపర్‌వైజర్ పోస్టుల సంఖ్య: 03
ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు పోస్టుల సంఖ్య: 338
చీఫ్ లా అసిస్టెంట్ పోస్టుల సంఖ్య: 54
పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల సంఖ్య: 20
ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల సంఖ్య: 18
సైంటిఫిక్ అసిస్టెంట్/ ట్రైనింగ్ పోస్టుల సంఖ్య: 02
జూనియర్ ట్రాన్స్‌లేటర్ పోస్టుల సంఖ్య: 130
సీనియర్ పబ్లిసిటీ ఇన్‌స్పెక్టర్ పోస్టుల సంఖ్య: 03
స్టాఫ్ అండ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల సంఖ్య: 59
మ్యూజిక్ టీచర్ పోస్టుల సంఖ్య: 10
ప్రైమరీ రైల్వే టీచర్ పోస్టుల సంఖ్య: 03
లైబ్రేరియన్ పోస్టుల సంఖ్య: 188
అసిస్టెంట్ టీచర్ పోస్టుల సంఖ్య: 02

# రాయపర్తిలో గంజాయి పట్టుకున్న పోలీసులు

నివాస్ న్యూస్ ప్రతినిధి

రాయపర్తి : రాయపర్తి మండల కేంద్రంలో పోలీస్ లు గంజాయి పట్టుకున్న ఘటన బుధవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం మేరకు.. ఖమ్మం నుండి వరంగల్ వైపుకు వెళ్తున్న క్రమంలో రాయపర్తిలో ఆర్టిసి బస్టాండ్ సమీపంలో అనుమానస్పదంగా సంచరిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకోగా అతని వద్ద ఉన్న బ్యాగుకు తనిఖీ చేయగా అందులో ఎండు గంజాయి లభ్యమైటట్లు వివరించారు. సుమారు 2.5కేజీల ఎండు గంజాయి స్వాధీనం చేసుకోగా దాని విలువ సుమారు 66. 750 రూపాయలు ఉంటుందని తెలిపారు. గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న వ్యక్తి పేరు లాబ్ బిశ్వాస్, గ్రామం లచ్చిపేట, బూదన్ పల్లి తాలూకా, మల్కన్ గిరి జిల్లా, ఒరిస్సా రాష్ట్రం అని వివరాలు వెల్లడించారు. స్మగ్లర్ ను అదుపులోకి తీసుకొని మరిన్ని వివరాల కోసం విచారణ చేపడుతున్నట్లు చెప్పారు.

# సమిష్టి కృషితోనే రాష్ట్రానికి మేలు

## రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్

ఢిల్లీ/ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5

న్యూఢిల్లీ కలిసికట్టుగా ఉండటం వల్లే విశాఖ స్టీల్ ను కాపాడుకోగలిగాం, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఇకముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, బీజేపీ నేతలు మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సమిష్టి కృషితో విశాఖ రైల్వే జోన్, అమరావతి, పోలవరం, స్టీల్ ప్లాంట్ కు నిధులు తెచ్చుకోగలిగామని చెప్పారు.రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మంత్రులు, ఎంపీలు చేస్తున్న కృషిని లోకేష్ అభినందించారు. అతి తక్కువ



కాలంలో విశాఖ స్టీల్ తో సహా అనే సమస్యల పరిష్కారం కావడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని లోకేష్ అన్నారు.

# పద్మశ్రీ పురస్కారం పొందిన పని శర్మని సచివాలయానికి ఆహ్వానించి సత్కరించిన ఎంపీ సీఎం


ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5

ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ పద్మశ్రీ పురస్కారం పొందిన సందర్భంగా. ఆయన్నుహాొసచివాలయానికి ఆహ్వానించి సత్కరించాను. అవధానంహాొబతకాలన్న ఆకాంక్షతో ఐటీ ఉన్న ప్రాంతంలో మన సంస్కృతి, సంప్రదాయం వెల్లివిరియాలన్నహాొఉద్దేశంతో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగాహాొఆనాడు హైదరాబాద్ లోని మాదాపూర్ లో అవధాన సరస్వతీ పీఠానికి స్థలం ఇచ్చిన విషయాన్ని నాగఫణి శర్మ గుర్తుచేసుకున్నారు. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణాలుహాొపూర్తయిహాొప్రజలకు మేలు జరుగుతుందనిహాొఆయన ఆశీర్వదించారు. ఏ.పి సి.ఎం చంద్రబాబు నాయుడు




# రైతు భరోసా నిధులు జమ షురూ

## -ఈరోజు ఒక ఎకరం వరకు పెరిగిన రైతు భరోసా నిధులు విడుదల



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల తో 17.03 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి నిధులు జమ చేయనున్న అధికారులు మిగిలిన వారికి ఎకరాల వారీగా విడుతల వారీగా రైతుల ఖాతాల్లోకి జమ కానున్న రైతు భరోసా నిధులు

# ఇండస్ట్రీలో విషాదం.. సీనియర్ నటి పుష్పలత కన్నుమూత..

## టాలీవుడ్ సీనియర్ నటి పుష్పలత (87) చైన్నైలో కన్నుమూశారు.




నివాస్ న్యూస్ ప్రతినిధి

టీ.నగర్ లోని తిరుమల పిళ్లై రోడ్డులో నివాసం ఉ ంటున్న ఆమె వృద్ధాప్యం కారణంగా మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలలో దాదాపు 100కు పైగా చిత్రాల్లో నటించారు పుష్పలత. 1958లో విడుదలైన సెంగోట్టై సింగం అనే సినిమా ద్వారా వెండితెరకు పరిచయమయ్యారు పుష్పలత. ఆ తర్వాత 1961లో కొంగునాట్టు తంగం అనే సినిమాలో కథానాయికగా కనిపించారు. నానుమ్ ఒరు పెణ్ అనే సినిమాలో నటుడు ఏవీఎం రాజన్ కు జోడిగా నటించారు. యుగపురుషుడు, రాజపుత్ర రహస్యం, శ్రీరామ పట్టాభిషేకం, కొండవీటి సింహం వంటి చిత్రాల్లో నటించారు. ఏవీఎం సంస్థ నిర్మించిన రాము సినిమాలో ఎన్టీఆర్ సరసన నటించారు పుష్పలత. తెలుగులోనే కాకుండా తమిళం, కన్నడ, హిందీ భాషలలోనూ నటించారు పుష్పలత. 1963లో మైన్ భీ లక్కీ హూన్ అనే సినిమాతో హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత నర్స్ అనే మలయాళ సినిమాలోనూ నటించారు.

సకలకళా వల్లభన్, నాన్ అడిమై ఇల్లై వంటి చిత్రాల్లో కీలకపాత్రలు పోషించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో కలిపి దాదాపు 100కు పైగా సినిమాల్లో నటించారు.

# మంత్రి సీతక్క ఇలాఖాలో మహర్షి డిగ్రీ కళాశాల బాగోతం బట్టబయలు!

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో విద్యా కుంభకోణం
ప్రైవేట్ డిగ్రీ కళాశాలల భయంకర మతలబు!
విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ కళాశాలలు
విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం
హాజరు లేకుండానే మార్కులు
మహర్షి డిగ్రీ కళాశాల మోసాలు వెలుగు
విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలు
మహర్షి కళాశాల అక్రమాలను ఎండగట్టిన సంఘాలు
మార్కులు కోసం డబ్బులు
కాకతీయ యూనివర్సిటీ తక్షణ జోక్యం అవసరం
తప్పుడు హాజరు నమోదు చేసే కళాశాలల గుర్తింపు రద్దు చేయాలి!
ప్రైవేట్ కళాశాలల దుర్మార్గం
విద్యార్థుల భవిష్యత్తును చిదిమేస్తున్న అక్రమ విధానాలు!
తప్పుడు హాజరు విధానం, లంచం ద్వారా మార్కులు
విద్యార్థుల జీవితాలతో చెలగాటం
మహర్షి కళాశాల అక్రమాలకు తెరతీసిన విద్యార్థి సంఘాలు
ప్రభుత్వ జోక్యం ఏది?
విద్యార్థుల జీవితాలతో మోసపూరిత ఆట
కాకతీయ యూనివర్సిటీ పరిధిలో విద్యా అన్యాయాలు విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం!

ములుగు మహర్షి డిగ్రీ కళాశాలలో అవకతవకలు విద్యార్థుల జీవితాలతో ప్రమాదకర ఆట!
విద్యార్థుల హాజరు లేకుండానే పరీక్షలు ప్రైవేట్ కళాశాలల విద్యా వ్యాపారం!"
మహర్షి డిగ్రీ కళాశాలలో అక్రమాలు డబ్బుతో మార్కులు, విద్యకు గండి!
తప్పుడు హాజరు రికార్డులు, లంచాల పరీక్షలు
విద్యార్థుల భవిష్యత్తును బలిగొంటున్న యాజమాన్యం!"
క్లాస్‌లు లేకుంటే స్కాలర్‌షిప్ ఎలా?
విద్యార్థుల నష్టానికి బాధ్యులెవరు?
కాకతీయ యూనివర్సిటీ తక్షణ జోక్యం అవసరం
విద్యా మాఫియాపై కఠిన చర్యలే మార్గం!"
"తల్లిదండ్రుల కన్నీళ్లు
పిల్లల భవిష్యత్తుతో ఆటలాడుతున్న కళాశాలలు!"
"విద్యా నియంత్రణ సంస్థలు మౌనం వీడాలి
ప్రైవేట్ కళాశాలల అక్రమాలకు చెక్ పెట్టాలి!"
"విద్యార్థి సంఘాల పోరాటం
మహర్షి డిగ్రీ కళాశాల గుర్తింపును రద్దు చేయాలనే డిమాండ్!"
"విద్య వ్యాపారంగా మారిన వైనం
విద్యార్థుల భవిష్యత్తుకు ఉద్యమమే మార్గం!"
కాకతీయ యూనివర్సిటీ పరిధిలో విద్యా కుంభకోణం- విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం





**ములుగు నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5**

విద్యను వ్యాపారంగా మార్చుకుని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ కళాశాలల అక్రమాలు ఒక్కొక్కటిగా బహిర్గతమవుతున్నాయి. తాజాగా ములుగు జిల్లాలోని మహర్షి డిగ్రీ కళాశాలపై విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. హాజరు లేకుండా పరీక్షలు, లంచం ద్వారా మార్కుల కేటాయింపు, తప్పుడు బయోమెట్రిక్ రికార్డులు నిర్వహణ వంటి అనేక అక్రమాలు వెలుగుచూశాయి. హాజరు లేకుండా మార్కులు విద్యార్థుల జీవితాలను గాలికొదిలిన యాజమాన్యం! ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులకు సరైన తరగతులు నిర్వహించకుండానే వారికి హాజరు నమోదుచేసి స్కాలర్‌షిప్ డబ్బులు తారుమారు చేస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి. పరీక్షల్లో అసలు నైపుణ్యం లేని విద్యార్థులకు భారీగా డబ్బులు తీసుకుని మార్కులు వేయిస్తున్నారని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు తరగతులకు హాజరుకాని, సిలబస్ గురించి సరైన అవగాహన లేకపోయినా, వారిని ఇంటర్నల్ ప్రాక్టికల్ పరీక్షల్లో ఉత్తీర్ణులను చేస్తూ, కళాశాల యాజమాన్యం పెద్ద ఎత్తున విద్యా మోసం చేస్తోందని విద్యార్థి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యపు దుర్మార్గపు విధానాలు – తల్లిదండ్రుల ఆందోళన! తమ పిల్లల భవిష్యత్తును ఈ విధంగా తక్కువ చేసి, కేవలం డబ్బు కోసం విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న యాజమాన్యంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చదువుకు రాకుండా ఉంచి, మార్కులు ఇచ్చి భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను మూసివేస్తున్నారని, ఇది విద్యార్థుల జీవితాల్లో పెద్ద నష్టం అవుతుందని వారంటున్నారు.

కాకతీయ యూనివర్సిటీ తక్షణ జోక్యం అవసరం!

విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు ఈ విద్యా మోసాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయి. కాకతీయ యూనివర్సిటీ వెంటనే స్పందించి, మహర్షి డిగ్రీ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తప్పుడు హాజరు నమోదు చేసే కళాశాలలపై విచారణ జరిపి, విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యా నియంత్రణ సంస్థలను కోరుతున్నారు.

మంత్రి సీతక్క స్పందించాల్సిన అవసరం


ములుగు జిల్లాలో విద్యా అవకతవకలపై మంత్రి సీతక్క స్పందించకపోతే, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతున్నాయని హెచ్చరించాయి. మహర్షి డిగ్రీ కళాశాల యాజమాన్యంపై తక్షణ చర్యలు తీసుకోవాలని, విద్యా మాఫియాపై ఉక్కుపాదం మోపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారకుండా, ప్రభుత్వం, యూనివర్సిటీ, విద్య నియంత్రణ సంస్థలు చొరవ తీసుకొని, ఇలాంటి అక్రమాలను నిర్మూలించాలి. లేకపోతే, విద్యార్థి సంఘాలు తీవ్రంగా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాయని స్పష్టమైన హెచ్చరిక ఇచ్చాయి!

# వారంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్

## కేంద్రం స్పందించకున్నా ఇక్కడే నిర్ణయం' అంటూ బీసీ రిజర్వేషన్లపై సీఎం వ్యాఖ్యలతో జోరుగా ప్రచారం

**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5**



గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల వేడి మొదలుకానుంది. తాజా పరిణామాల నేపథ్యంలో మరో వారం రోజుల్లోనే పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలిసింది. బీసీ గణన, జనాభా ఆధారంగా వారికి రిజర్వేషన్లు కల్పించే అంశంపై ప్రభుత్వం ఒక స్పష్టతకు వచ్చిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఎంతో సమయం పట్టదని సమాచారం. వేగంగా ఎన్నికల ప్రక్రియ చేపట్టాలని కాంగ్రెస్ సర్కారు భావిస్తోందని, అందుకు అనుగుణంగానే అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు అంశంపై ప్రసంగించిన ఆయన.. రాష్ట్రం చేస్తున్న ప్రతిపాదనపై కేంద్రం స్పందించకపోయినా తమ ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. అవసరమైతే పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. అయితే ఆ తరువాత అసెంబ్లీ చేసిన తీర్మానంలో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్రాన్ని కోరింది తప్ప... రిజర్వేషన్లు 50 శాతానికి మించి పెంచుకునేలా చట్టం చేయాలని మాత్రం కోరలేదు. దీన్ని బట్టి పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఎన్నికలకు వెళ్తారని తెలుస్తోంది. సీఎం వ్యాఖ్యల దృష్ట్యా ప్రభుత్వం రిజర్వేషన్ల ఖరారుపై ఓ నిర్ణయం తీసుకుంటుందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం నిర్వహించడం.. కులగణన, అన్ని వర్గాల జనాభావంటి వివరాలు వెల్లడించిన నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలు చేపట్టడం ఖాయమని గ్రామీణ ప్రాంతాల్లోని ఆశావహులు అభిప్రాయపడుతున్నారు. అయితే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల అమలుకు విధి విధానాలు రూపొందించడం, ఎన్నికలు ఎప్పుడు చేపట్టాలన్న అంశంపై నిర్ణయానికొచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ జారీ చేయాల్సి ఉంటుంది. దీని ఆధారంగానే రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎసఈసీ) పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు క్షేత్రస్థాయిలో ఎస్ఈసీ తగిన ఏర్పాట్లు చేసుకుంది. ఇదిలా ఉండగా, ముందుగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతాయని, ఆ తర్వాతే సర్పంచ్ ఎన్నికలు చేపట్టే అవకాశం ఉందని సమాచారం. కాగా, పంచాయతీరాజ్ సాధారణ ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు ఎస్ఈసీ సిద్ధమవుతోంది. ఈ సిబ్బందికి ట్రైనర్లు శిక్షణ ఇస్తారు. ఈ ట్రైనర్లకు బుధవారం హైదరాబాద్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్ఈసీ తెలిపింది. జిల్లాకు 10 మంది చొప్పున పంపాలని కలెక్టర్లను కోరింది.

# భీమా రంగంలో విదేశీ పెట్టుబడులు

## ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ గీతా స్వామినాథన్





పటాన్ చెరు: ఫిబ్రవరి 5 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

సంగారెడ్డి జిల్లా బీహెచ్ఈఎల్ ఎల్ఐసి కార్యాలయం ఎదుట ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి గీత స్వామినాథన్ మాట్లాడుతూ భీమా రంగంలో విదేశీ పెట్టుబడి 74 శాతం నుండి 100 శాతం వరకు కు బీమా కంపెనీలకు కాంపోజిట్ లైసెన్సులు జారీ చేయడం బీమా కంపెనీలకు ఏర్పాటుకు నిర్ధారిత మూలధనాన్ని క్యాపిటల్ తగ్గించడం ఏజెంట్లకు ఒకటి కంటే ఎక్కువ భీమా కంపెనీల పాలసీల అమ్మడానికి అనుమతించడం వల్ల విదేశీ పెట్టుబడిదారులకు మన దేశీయ పొదుపు మీద పూర్తి నియంత్రణకు వీలు కల్పిస్తుందని అన్నారు విదేశీ పెట్టుబడులు అధిక లాభార్జన కోసమే మార్కెట్లోకి వస్తున్నాయి అనేది నిర్వివాదం అని కాంపోజిట్ లైసెన్సులు ఇవ్వడం వల్ల బీమా కంపెనీ నిధుల మళ్లింపు కనీసం చెల్లింపులో అస్పష్టత వినియోగదారుల ప్రయోజనాల పై రాజీపడడం పాలసీదారుల డాటా గొప్యత రక్షణ లేకుండా పోవడం మూలధనంలో లోటు వంటి అనైతిక ప్రమాదకర పరిమాణాలకు దారితీస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు తిరుమలాదేవి . ఉమా సుబ్రహ్మణ్యం భీమా ఉద్యోగులు పాల్గొన్నారు.


# లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో భారీ అగ్నిప్రమాదం..

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



హైదరాబాద్ : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కొంతమంది పేదలు రైల్వే స్టేషన్ సమీపంలోని ఖాళీ స్థలంలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. అయితే బుధవారం సాయంత్రం ఒక గుడిసెకు నిప్పంటుకోగా అవి క్రమంగా మిగతా గుడిసెలకు అంటుకున్నాయి. క్షణాల వ్యవధిలోనే మంటలు వేగంగా వ్యాపించడంతో గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ ప్రమాదంలో గుడిసెలలోని వస్తువులు, బట్టలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. కొంతమంది నిరుపేదలు చాలాకాలంగా ఇక్కడ గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారు. అయితే ఈ ప్రమాదం ఎలా జరిగింది అనేది తెలియరాలేదు. ప్రమాదం జరిగిన సమయంలో గుడిసెల్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# మేడారం చిన్న జాతరకు నేడు అంకురార్పణ



**ములుగు నివాస్ న్యూస్ ఫిబ్రవరి 5**

ములుగు జిల్లాలోని మేడారం చిన్నజాతరకు నేడు అంకురార్పణ చేయనున్నారు. వనదేవతల జాతర సందర్భంగా ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు. మినీ జాతరకు ముందు జరిగే సంప్రదాయ పూజల్లో భాగంగా గుడిని శుద్ధి చేయనున్నారు. దీంతో చిన్నజాతర కోలాహలం మొదలు కానుంది. కాగా.. ఈ నెల 12 నుంచి 15 వరకు చిన్న జాతర జరగనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ అక్కడ ఏర్పాట్లు చేస్తోంది.

# రేపు ఢిల్లీ వెళ్లనున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై సుప్రీంకోర్టు న్యాయవాదులతో చర్చించనున్న కేటీఆర్ మూడు రోజుల పాటు ఢిల్లీలో ఉండే అవకాశం.....

# బాలమేళాను సందర్శించిన కాంప్లెక్సు హెచ్.యం హరిత

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



అశ్వారావుపేట : అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని పేట మాలపల్లి,అశ్వారావుపేట (ఉర్దూ) పాఠశాలల్లో నిర్వహిస్తున్న బాల మేళా – 2025 ను బుధవారం కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పి.హరిత సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకున్నారు.తెలుగు,ఆంగ్లం,గణితం లలో విద్యార్థులకు ప్లేకార్డు ద్వారా వారి నైపుణ్యాలను ప్రదర్శింప చేశారు. గణిత సామర్థ్యాలను ఆటల ద్వారా ప్రదర్శింప చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కాంప్లక్సు సీ.ఆర్.పీ ప్రభాకరాచార్యులు, ఆర్.పి సత్యనారాయణ, ఉపాధ్యాయులు అరుణ, సుజాత, కృష్ణవేణి, హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీవిబి వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ

**నివాస్ న్యూస్ ప్రతినిధి** నెల్లికుదురు : నెల్లికుదురు మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ విద్యాలయం (కేజీవిబీ) వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినట్లు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపాడు. బుధవారం వసతి గృహంలోని కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్, స్టోర్ రూమ్, పరిసరాలను బుధవారం పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన, ఆహారాన్ని అందించాలని సూచించారు, స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తూ ఉండాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు, విద్యార్థుల యొక్క మానసిక, ఆరోగ్యం స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు, మానసిక వికాస తరగతులను నిర్వహించాలని తెలిపారు,వసతి గృహంలోని పరిసరాలలో ప్రతినిత్యం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు,భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ వంటలు తయారు చేయాలన్నారు,మండల ప్రత్యేక అధికారులు వారి సాధారణ పర్యటనలో భాగంగా అన్ని వసతి గృహాలను సందర్శించాలని సూచించారు, విద్యతోపాటు క్రీడలు, మానసిక వికాసంపై మంచి ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తాసిల్దార్ కోడి చింతల రాజు ఎమ్మార్వై రెహమాన్ కేజీబీవీ ప్రిన్సిపల్ ఇల్లందుల సుమలత, సిబ్బంది పాల్గొన్నారు.

# సంయుక్త కిసాన్ మోర్చా ఆద్వర్యంలో నిరసన

అశ్వారావుపేట : మోడీ వ్యవసాయ చట్టాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా ఆద్వర్యంలో సీపీఐ,సీపీఐ(ఎం),సీపీఐ ఎం.ఎల్ ఎన్.డి ప్రజా పంథా మాస్ లైన్ నాయకులు నేతృత్వంలో బుధవారం నిరసన చేపట్టారు.ముందుగా నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లోని మూడు రోడ్ల ప్రధాన కూడలిలో గల భారత రత్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు.అనంతరం పలు అంశాలు పై ప్రసంగించారు.

# ప్రత్యేక హోదా డిమాండ్‌ను పునరుద్ధరించండి

అమరావతి : నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రానికి ప్రత్యేక హోదా డిమాండ్‌ను పునరుద్ధరించాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. రాష్ట్రానికి హోదా ఇస్తే పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చి ప్రజలకు ఉపాధి పెరుగుతుందని వెల్లడించారు. ప్రత్యేకహోదా ఏజెండాను పక్కన పెట్టడమే పెద్ద తప్పు అన్నారు. ఈ నెల 1,2,3 తేదీల్లో నెల్లూరులో జరిగిన సిపిఎం 27వ రాష్ట్ర మహాసభ నిర్ణయాలను విజయవాడలోని బాల్సోత్సవ భవన్‌లో బుధవారం ఆయన వివరించారు. రాష్ట్రానికి హోదా వస్తేనే పెట్టుబడులు, పరిశ్రమలు వస్తాయని, ఉపాధి కూడా పెరుగుతుందన్నారు. బీహార్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని జెడియు నిరంతరం పోరాటం చేస్తున్నదన్నారు. మన రాష్ట్రానికి రావాల్సిన హోదాను మాత్రం తాకట్టు పెట్టారని విమర్శించారు. చట్టపరంగా రావాల్సిన నిధులు, ప్యాకేజ్‌లను తీసుకురావడం లేదన్నారు. హోదా వస్తే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కార్పొరేట్ల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండదన్నారు. ప్రజలపై భారాలు వేస్తే మోయగలిగే పరిస్థితిలో లేరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాస్తవాలు గుర్తించడాన్ని ఆయన ఆహ్వానించారు. ప్రజల ఆదాయాలు పడిపోతున్నాయని, భారాలు భరించలేని స్థితిలో లేరనే అంశాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేతో తేటతెల్లమయిందన్నారు. ఈ అంశాలను తాము గతంలోనే చెప్పామని వివరించారు. ప్రజల ఆదాయాలు పెరిగితేనే ఆర్థిక వ్యవస్థ ముందుకు వెళుతుందన్నారు. రాయితీలు ఇచ్చి ప్రజల ఆదాయం పెంచే అంశాలను ఆలోచించాలని కోరారు. ప్రభుత్వ ఖాజానా ఖాళీ అయ్యిందని ఎన్నికల్లో ప్రచారం చేసిన చంద్రబాబుకు ప్రజల అప్పుల్లో ఉన్న సంగతి తెలియదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం పెండిరగ్‌లో ఉంచిన విద్యుత్ చార్జీల పాపాన్ని కూటమి ప్రభుత్వం ప్రజల నెత్తిన వేసిందన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేనట్లుగా భారాలు మోపారని, ఆ సమయంలో ప్రజలు భరించలేరని తాము చెప్పినా వినలేదన్నారు. ప్రజలపై భారాలు మోపబోమని చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలని కోరారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మి రాష్ట్ర ఖజానాను నింపుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసిందని, ఈ నిర్ణయాన్ని తాము సమర్థించబోమన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలపై దృష్టిసారించాలన్నారు. కేంద్రం ఇప్పటికే రూ.20వేల కోట్ల బకాయి ఉందని, పోలవరం నిర్వాసితులకు నిధులు ఇవ్వాలని తెలిపారు. కాంట్రాక్టులకు మేలు జరిగేలా పోలవరం నిర్మాణ అంచనాలు పెంచుతున్న ప్రభుత్వం నిర్వాసితులపై శ్రద్ధ చూపడం లేదన్నారు. ప్రాజెక్టు అంచనాలను సవరిస్తున్న ప్రభుత్వం పునరావాస ప్యాకేజ్‌ను ఎందుకు పెంచడం లేదని నిలదీశారు. 18 ఏళ్లు నిండిన నిర్వాసితులకు ప్యాకేజ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతేడాది వెనుకబడిన జిల్లాలకు ప్రకటించిన బడ్జెట్‌లో ఇప్పటివరకు ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టకుండా రాష్ట్రాన్నిఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం టిడిపి, జెడియులపై ఆధారపడి వుందని ఆంధ్ర, బీహార్ రాష్ట్రప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తే తక్షణమే నిధులు వస్తాయని అన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవమే ప్రధాన నినాదంగా ఏర్పాట్కెన టిడిపి తెలుగు ఆత్మ గౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిందని విమర్శించారు. కేంద్రంతో పోరాడి నిధులు తెచ్చుకునే సంప్రదాయాన్ని ఎన్‌టి రామారావు తీసుకొచ్చారని, ఇప్పుడు ఆయన ఉద్దేశాలకే టిడిపి సమాధి కడుతోందని విమర్శించారు. వెనుకబడిన జిల్లాలకు రూ.1.30లక్షల కోట్లు ప్యాకేజ్ ఇవ్వాల్సి ఉందన్నారు. రాజధానికి నిధులు ఇవ్వకుండా రూ.12వేల కోట్ల అప్పు కేంద్రం ఇప్పిస్తుందని, ఇది ప్రజలపై పడే భారం కాదా అని ప్రశ్నించారు. కేంద్రం నుంచి రావాల్సిన వాటిని పోరాడి తీసుకొస్తేనే రాష్ట్రఅభివృద్ధి వేగంగా పరుగులు తీస్తుందని చెప్పారు. విశాఖస్టీల్ ప్లాంట్‌ను మూసేందుకు మిట్టల్ తీసుకొచ్చే ఫ్యాక్టరీ కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారే తప్ప ప్రభుత్వ రంగంలో రావాల్సిన కడప ఉక్కు ఫ్యాక్టరీని అడగటం లేదన్నారు.




8 నెలల్లోనే ప్రభుత్వంపై అసంతృప్తి

టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లోనే ప్రజల్లో తీవ్ర అసంతప్తి ఏర్పడిందని చెప్పారు. వైఎస్ జగన్ విధానాలను తిరస్కరించి కూటమిపై నమ్మకంతో ప్రజలు గెలిపించారని చెప్పారు. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోకుండా జగన్ విధానాలనే కొనసాగిస్తోందని విమర్శించారు. స్మార్ట్‌మీటర్ల అంశంలో గత ప్రభుత్వానికి, కూటమి ప్రభుత్వానికి తేడా లేదన్నారు. అదానీ కోసం మాజీముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చిన మీటర్లను కొనసాగిస్తోందన్నారు. విద్యుత్ వినియోగదారులకు ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ మీటర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మీటర్లు అనేక చోట్ల విద్యుత్ బిల్లు అధికంగా వస్తున్నాయని చెప్పారు. సెకి ఒప్పందంలో అవినీతి జరిగిందని అమెరికాలో విచారణ జరుగుతోందన్నారు. తక్కువగా వచ్చే విద్యుత్‌ను యూనిట్‌కు రూ.2.49ల చొప్పున 25 ఏళ్లపాటు ఎందుకు కొనసాగించాలని ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మొట్టమొదటి సంతకం చేసిన డిఎస్సికి అతీగతి లేదన్నారు. సాల్ట్ పేరుతో ప్రకటించిన పోస్టులను కూడా కోతలు పెట్టేందుకు ప్రయత్నం జరుగుతోందన్నారు. విద్యా విధానాన్ని ముక్కలుముక్కలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలలను విలీనం చేసి కాంట్రాక్టు లెక్చరర్లను ఇంటికి పంపే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఉపాధి పెంచకుండా ప్రజల ఆదాయాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేస్తేనే ప్రజల్లో ఉన్న అసంతృప్తి తొలగిపోతుందన్నారు.

స్పష్టత లేని పి4 విధానం

చంద్రబాబు విజన్ 2047 పేరుతో తీసుకొచ్చిన పి4 విధానంపై స్పష్టత లేదన్నారు. విజన్‌2020నే ఫెయిలైందని, మరలా 2047 తీసుకొచ్చారని తెలిపారు. ఉగాది నుంచి అమలు చేస్తామని చెబుతున్న పి4 విధానంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల పాత్ర, దీనివల్ల వారికి కలిగే లాభం ఏమిటో చెప్పాలని కోరారు. సమాజపరమైన వనరులను భూమి తదితర ప్రజల ఆస్తులను ప్రైవేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఈ విధానం తీసుకొచ్చారని విమర్శించారు. ప్రజల ఆస్తుల లూఠీ చేయడానికే పి4 తప్ప ఉద్ధరించడానికి కాదన్నారు. ఉగాది నుండి హడావుడిగా అమలు చేయకుండా దీనిపై అసెంబ్లీలో చర్చ పెట్టడంతో పాటు అఖిలపక్షం ఏర్పాటు చేయాలని చెప్పారు. పి4 పేరుతో ప్రజల మాడు పగలగొట్టి ఆస్తులను కార్పొరేట్‌కు అప్పగిస్తామంటే తాము అంగీకరించబోమన్నారు. కమ్యూనిస్టులను మారాలని చెబుతున్న చంద్రబాబు మారుతున్న ప్రపంచాన్ని గుర్తించడం లేదన్నారు. ప్రైవేట్ కంపెనీలు దివాళా తీయడంతో అమెరికా,యూరప్ వంటి దేశాలు కూడా ప్రభుత్వ రంగాన్ని బలపర్చుకుంటున్నాయని చెప్పారు. ప్రభుత్వ రంగాన్ని బలపర్చుకునే విధంగా చంద్రబాబు విధానాలను మార్చుకోవాలని చెప్పారు.

# అపరాల ధరల పతనం

గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అపరాల సాగు ఈ ఏడాది ఆశించిన స్థాయిలో లేకున్నా ధరలు మాత్రం గణనీయంగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంగా వ్యాపారులు చెబుతున్నారు. దీంతో భారీగా పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రైతులకు నిరాశ ఎదురవు తోంది. రాష్ట్రంలో ఉత్పత్తులు బాగున్నా ఇతర దేశాల నుంచి దిగుమతులతో శనగ, కంది ధరల పతనానికి దారితీసింది. ఆస్ట్రేలియా నుండి శనగ దిగుమతులు, మయన్మార్ నుండి కందుల దిగుమతి వల్ల ఉమ్మడి జిల్లాలో ఈ పంటలను సాగు చేసిన రైతులకు నష్టాలు మిగులుస్తున్నాయి. గత రెండు నెలల కాలంలో శనగ, కంది, మినుము, పెసర ఉత్పత్తులకు క్వింటాల్‌కు సగటున రూ.3 వేల వరకు ధర తగ్గింది. కేంద్ర ప్రభుత్వం 2026 మార్చి వరకు దిగుమతులకు అవకాశం కల్పించడం వల్ల పప్పు ధాన్యాల ధరలు మరింత తగ్గే అవకాశం ఉందనియ వ్యాపార వర్గాలు తెలిపాయి. ఒకవైపు ధరల్లేక మరోవైపు పెరుగుతున్న సాగువ్యయం వల్ల రైతులకు నిరాశ మిగులుతోంది. ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం లేకపోవడం వల్ల 2024-25 వార్షిక సంవత్సరంలో ఖరీఫ్, రబీలో అపరాల సాగు గణనీయంగా తగ్గింది. ఖరీఫ్‌లో ఆగస్టు 31, సెప్టెంబరు 1న సంభవించిన తుపాను వల్ల అతి భారీ వర్షాలతో అపరాల పంటలు నీటమునిగి దెబ్బతిన్నాయి. ఉత్పత్తి కూడా తగ్గింది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం సెప్టెంబరు తరువాత సాగు చేసిన శనగ పంటకి వర్షాలు సానుకూలంగా మారి దిగుబడులు ఆశాజనకంగావున్నాయి. ధరల లేమి రైతులను కలవరపరుస్తోంది. గతేడాది ఇదే రోజుల్లో కందులు క్వింటాళ్ రూ.10-12 వేలు పలకగా ప్రస్తుతం



రూ.6500-7500 మాత్రమే పలుకుతోంది. మినుములు, పెసల ధరల పరిస్థితి కూడా ఇంతే ఉంది. శనగ ధరలు క్వింటాళ్ గతేడాది రూ.8 వేల వరకు పలకగా ఇప్పుడు రూ.5 వేలకు తగ్గాయి. గరిష్టంగా అన్ని రకాల అపరాల ఉత్పత్తులకు క్వింటాళ్‌కు రూ.3 వేల వరకు తగ్గాయి. అయితే హోల్‌సేల్ మార్కెట్‌లో కొంత ధరలు తగ్గినా రిటైల్ మార్కెట్‌లో ధరలు తగ్గడం లేదు. ప్రధానంగా మాల్స్‌లో కంది పప్పు, మినప గుళ్ల ధరలు కిలో రూ.130కు విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులపై సంబంధిత శాఖలు జోక్యం చేసుకుని వినియోగదారుడికి వెసులుబాటు కల్పించేందుకు కృషి చేయడం లేదు.

రబీ రైతుల దిగాలు

ప్రస్తుత రబీ సీజన్‌లో రెండో పంటగా అపరాలు సాగు చేసిన రైతులు దిగాలుగా ఉన్నారు. రబీలో గురటూరు జిల్లాలో 1.84 లక్షల ఎకరాల్లో పంటలు వేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 1.48 లక్షల ఎకరాల్లో సాగైంది. పల్నాడు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల అంచనాకుగాను లక్షా 10 వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగయ్యాయి. రెండు జిల్లాల పరిధిలో కనీస విస్తీర్ణంలోనే దాదాపు 66 వేల ఎకరాల్లో రబీ సాగవ్వలేదని అధికార వర్గాలు తెలిపాయి. కృష్ణా డెల్టా పరిధిలో వరి స్థానంలో రబీ సాగుకు ఎక్కువ మంది రైతులు జొన్న, మొక్కజొన్న, మినుము, పెసరకు మొగ్గుచూపారు. రబీ సీజన్‌లో 2,500 ఎకరాల్లో వరి సాగు చేశారు. ఖరీఫ్‌లో వరి కోతల తరువాత రబీలో జొన్న సాగు ఈ ఏడాది 49 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 26 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. మొక్కజొన్న 52 వేల ఎకరాలకు గాను 46 వేల ఎకరాలలో సాగు చేశారు. మినుము, పెసర, శనగ తదితర పంటలు 90 వేల ఎకరాల్లో వేస్తారని అంచనా ఉండగా 76 వేల ఎకరాల్లో సాగు చేశారు. పల్నాడు జిల్లాలో 10 వేల ఎకరాల్లో కంది సాగు చేయాల్సి ఉండగా 5800 ఎకరాలు, 30 వేల ఎకరాల్లో శనగ సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 17 వేల ఎకరాల్లో సాగు చేశారు. పల్నాడు జిల్లాలో 60 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 30 వేల ఎకరాల్లోనే సాగైంది. 21 వేల ఎకరాల్లో మొక్కజొన్న వేస్తారని భావించగా ఇప్పటి వరకు 25 వేల ఎకరాల్లో సాగు చేశారు. పొగాకు విస్తీర్ణం 4200 ఎకరాలకు గాను 14 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఇతర పంటలు 9 వేల ఎకరాల్లో సాగు చేశారని అధికార వర్గాలు తెలిపాయి.

# నాని 'జెండా పై కపిరాజు' హీరోయిన్ పెళ్లి!



నేచురల్ స్టార్ నాని సరసన 'జెండా పై కపిరాజు' అనే చిత్రంలో నటించింది. దక్షిణాదిన నాలుగు ప్రధాన భాషల్లో నటించింది పార్వతి నాయర్. నేచురల్ స్టార్ నాని సరసన 'జెండా పై కపిరాజు' అనే చిత్రంలో నటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళంలో పలు చిత్రాలతో పాపులరైన ఈ బ్యూటీ ఇప్పుడు పెళ్లితో జీవితంలో సెటిలవుతోంది. పార్వతి నాయర్, చెన్నైకి చెందిన వ్యాపారవేత్త అశ్రిత్ అశోక్‌ను వివాహం చేసుకోనుంది. వారి బంధాన్ని ఇరు కుటుంబాలు ఆమోదించాయి. నిశ్చితార్థ వేడుక ఇటీవల చెన్నైలో జరిగింది. మెహందీ , హల్దీ సహా ప్రీవెడ్డింగ్ వేడుకలు ఫిబ్రవరి 6న చెన్నైలో ప్రారంభం కానున్నాయి. పార్వతి తన ఇన్‌స్టాగ్రామ్‌లో నిశ్చితార్థ ఫోటోలను షేర్ చేయగా ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. ఓ కార్యక్రమంలో కలిసాక మాటలు కలిసాయని ఇప్పుడు ప్రేమలో ఉన్నామని పార్వతి వెల్లడించారు. కొన్ని నెలల పాటు ఈ జంట డేటింగ్ సాగింది. చెన్నైలో మలయాళం, తెలుగు సంప్రదాయాలను అనుసరించి తల్లిదండ్రుల ఆమోదంతో వివాహం చేసుకుంటున్నామని, వివాహానంతర వేడుకలు కేరళలో జరుగుతాయని నాయర్ వెల్లడించారు. అయితే పార్వతి నాయర్ వివాహ తేదీని ఇంకా ప్రకటించలేదు. కమల్ హాసన్ -ఉత్తమ విలన్, గౌతమ్ మీనన్ యెన్నై అరిందాల్ (ఎంతవాడు కానీ- అనుష్క), ఎంగిట్ట మోతాతే, నిమిర్ వంటి చిత్రాలలో తన నటనతో మెప్పించింది. దళపతి విజయ్ నటించిన బ్లాక్ బస్టర్ మూవీ 'ది గోట్'లో కూడా ఒక చిన్న పాత్ర పోషించింది. 2025 ఫిబ్రవరి 7న విడుదల కానున్న 'అలంబన' చిత్రంలో పార్వతి కీలక పాత్ర పోషించారు. పెళ్లి తర్వాత నటిస్తుందా లేదా? అన్నదానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# అందాల మీను కవర్ స్టిల్ చూశారా!

'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది మరిన్ని పెద్ద సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 2025ను ఆరంభంలోనే బిగ్గెస్ట్ సక్సెస్‌తో ప్రారంభించింది. గత ఏడాది సంక్రాంతికి వచ్చిన 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్ పాత్రలో కనిపించడంతో పాటు, ఆ సినిమా పెద్దగా ఆడకపోవడంతో జనాలు ఈ అమ్మడిని పట్టించుకోలేదు. కానీ లక్కీ భాస్కర్‌లో మంచి నటనతో పాటు, ఆ సినిమాకు హిట్ టాక్ దక్కడం వల్ల వరుసగా ఆఫర్లు దక్కాయి. లక్కీ భాస్కర్ సమయంలోనే మట్కా సినిమాతో ఫ్లాప్‌ని చవి చూసింది. టాప్ లిస్ట్ ఇదే! గత ఏడాది 'లక్కీ భాస్కర్' సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి, ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సక్సెస్‌ను సొంతం చేసుకుంది. తక్కువ సమయంలోనే రెండు పెద్ద విజయాలను సొంతం చేసుకున్న నేపథ్యంలో టాలీవుడ్‌లో ఈ అమ్మడు మోస్ట్ బిజీ హీరోయిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే నవీన్ పొలిశెట్టి హీరోగా రూపొందుతున్న సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఆ సినిమాకు సంబంధించిన టీజర్ ఇటీవల విడుదల అయ్యింది. అనగనగా ఒక రాజుతో మీనాక్షి మరో విజయాన్ని తన ఖాతాలో ఇదే ఏడాది వేసుకునే అవకాశాలు ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సంక్రాంతికి వస్తున్నాంతో ఈ అమ్మడి పారితోషికం అమాంతం పెరిగిందట. సినిమాలతోనే కాకుండా అప్పుడప్పుడు ఇలా అందాల ఆరబోత ఫోటో షూట్స్‌తోనూ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజ్‌పై పూజా హెగ్డే కన్నుల విందు చేసింది. స్టైలిష్ గాగుల్స్‌తో విభిన్నమైన ఔట్ ఫిట్‌తో క్లోజప్‌లో ఈ అమ్మడి అందాల ఆరబోత అదిరిపోయింది. ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ ఐకాన్‌గా ఈ కవర్‌పై మీనాక్షి చౌదరి కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బిగ్గెస్ట్ హిట్‌ను దక్కించుకోవడంతో జోరు మీదున్న ఈ అమ్మడికి ముందు



ముందు ఇలాంటి స్పెషల్ కవర్ స్టిల్స్ మరిన్ని దక్కే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రస్తుతానికి ఈ అమ్మడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాను ఎంజాయ్ చేస్తోంది. గత నెల రోజులుగా సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొంటూనే ఉంది. వెంకటేష్, మీనాక్షి చౌదరితో కలిసి తగ్గకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నా సినిమాలో ఎవరి ప్రాముఖ్యత వారికి ఉంది. అందుకే మీనాక్షికి సైతం ఈ సినిమాతో మంచి గుర్తింపు దక్కింది.

ఆకట్టుకునే అందంతో పాటు అలరించే నటన ప్రతిభ ఉన్న ఈ అమ్మడు టాలీవుడ్‌లో ముందు ముందు స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబుతో లీడ్ పెయిర్ కోసం, ప్రభాస్‌తో నటించడం కోసం వెయిట్ చేస్తున్నట్లుగా ఈ అమ్మడు ఆమధ్య తన మనసులో మాట చెప్పుకొచ్చింది.


# అజిత్ 'పట్టుదల'.. తెలుగు ఓపెనింగ్స్ సంగతేంటి??

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న లేటెస్ట్ మూవీ పట్టుదల (తమిళ టైటిల్- విదామయూర్చి). కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న లేటెస్ట్ మూవీ పట్టుదల (తమిళ టైటిల్- విదామయూర్చి). సీనియర్ బ్యూటీ త్రిష హీరోయిన్ గా నటించగా మాగిజ్ తిరుమేని దర్శకత్వం వహించారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో సుభాస్కరన్ నిర్మించారు. ఇప్పటికే మూవీ షూటింగ్ కంప్లీట్ అవ్వగా.. పొంగల్‌కు విడుదల కావాల్సింది. కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ గా



రూపొందిన పట్టుదల మూవీ.. ఫిబ్రవరి 6వ తేదీన రిలీజ్ చేస్తున్నట్లు కొద్ది రోజుల క్రితం మేకర్స్ అనౌన్స్ చేశారు. అప్పుడే ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. సినిమాపై హైప్ క్రియేట్ చేసేందుకు ట్రై చేస్తున్నారు. వరుస పోస్టర్లను రిలీజ్ చేస్తున్నారు.

# నివాస్ న్యూస్ సినిమా



ఆయేషాఖాన్ హాట్ ఇన్ బ్లాక్